నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 03 , నవంబర్ 2023
పేజీలు: 04



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అభివృద్ధి అంటే కేసీఆర్‌తోనే సాధ్యం
- అచ్చంపేటలో విస్తృత ప్రచారం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 2:

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం లింగాల మండల కేం ద్రంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యాపారస్తులను కలుస్తూ సీఎం కేసీఆర్ కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు మిగతా 2లో..



# మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

## బీఆర్ఎస్ తోనే నల్లమల్ల అభివృద్ధి

### జిబిఆర్ చారిటబుల్ చైర్ పర్సన్ గువ్వల అమల

అమ్రాబాద్( నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 2

**నల్లమల్ల అభివృద్ధి** బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని జిబిఆర్ చారిటబుల్ చైర్ పర్సన్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వ ల అమల అన్నారు. గురువారం అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట గ్రామంలో పర్యటించిన ఆమె గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. మిగతా 2లో..



# ఓటు వరకే మేము పరిమితమా?

- వెల్డింగ్ షాప్ అసోసియేషన్ సభ్యులందరూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా
- ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు కోసం ముందుండి ప్రచారం..
- మా ప్రాంత వాసే కావాలి, వలసవాది అసలు వద్దు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 2:

ఒక్క ఓటు కోసమే మమ్ములను వాడు కుంటారా మిగతా సమయంలో మేము మీకు గుర్తుకురామా అంటూ ఎమ్మెల్యే గువ్వల బాల రాజుపై అచ్చంపేట వేల్డింగ్ షాప్ అసోసి యేషన్ సభ్యులు తీవ్రంగా మండిపడుతూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో వెల్డిం గ్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లా డుతూ..... ఎమ్మెల్యే మిగతా 2లో..



# బీజెపి అభ్యర్థిని గెలిపించండి

- అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం...
- హెచ్ఎస్ గోపీనాథ్ రెడ్డి జిల్లా ఎన్నికల ఇంచార్జ్





# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



(మొదటిపేజీ తరువాయి..)

కాకముందు లింగాల మండలం పూర్తిగా అభివృద్ధిలో వెనుకబడి ఉండేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో గ్రామాలలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. రానున్న రోజుల్లో అన్ని రంగాలకు నిలయంగా అచ్చంపేట ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ రాకతో ప్రళయంగా భూకంపం ఉండే విధంగా సభ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. మా వినయం, విధేయతనే మా పార్టీ గెలుపుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే విధంగా 50 వేల మెజారిటీతో అచ్చంపేట గడ్డపై గెలవబోతున్నట్లు ఎమ్మెల్యే ధీమా వ్యక్తం పరిచారు. హ్యాట్రిక్ తో అచ్చంపేట గులాబీ మాయం అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు మాకం తిరుపతయ్య, పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధీర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు కేటి తిరుపతయ్య, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, రానోజి, మల్లేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.ల









## ఓటు వరకే మేము పరిమితమా?

(మొదటిపేజీ తరువాయి..)

గువ్వల బాలరాజు వైఖరి నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గువ్వల బాల్ రాజు అధికారంలో 10 సంవత్సరాలు ఉండి కూడా మమ్ములను ఓటు కోసమే ఉపయోగించుకు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు కానీ మా ప్రాంతాన్ని కానీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని తీవ్రంగా మండిపడ్డారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే మా స్థానికుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకొని తీరుతామన్నారు. వలసవాది అయిన గువ్వల బాలరాజును అచ్చంపేట నియోజకవర్గం నుండి పంపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శుభ సందర్భంగా స్థానిక అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ సమక్షంలో కండువాలు కప్పుతూ సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అచ్చంపేట గడ్డ కాంగ్రెస్ అడ్డగా చరిత్ర తిరగరాయ బోతున్నామని అసోసియేషన్ వెల్డింగ్ షాప్ సభ్యులు ముక్తకంఠంతో అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అసోసియేషన్ వెల్డింగ్ షాప్ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం



(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ ఎస్ ముచ్చటగా మూడోసారి అచ్చం పేట గడ్డపై హ్యాట్రిక్ సాధించడం తధ్యమన్నారు. తదుపరి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరూ తమకు సహకరించాలని మేము మీకు అండగా ఉంటామని ఆమె తెలిపారు. ఇంటింటికి వెళ్లి గడపగడప తిరుగుతూ ఆమె ప్రచారం నిర్వహించి టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దోమలపెంట గ్రామ సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ కటకం మహేష్, మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, మాజీ ఉపసర్పంచ్ భూదాల ప్రసాద్, ఎడ్ల శేఖర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజెపి అభ్యర్థిని గెలిపించండి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 02:

రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లేగల రామ్మోహన్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని వరంగల్, మానుకోట పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, బెంగళూరు ఎమ్మెల్సీ హెచ్ ఎస్ గోపీనాథ్ రెడ్డి అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చాక బీసీలు ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీతో రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ మరింత పెరిగిందని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు స్థానికేతరుల పాలనతో అసంతృప్తితో ఉన్నారని చైతన్యవంతులని ఈసారి స్థానికులకే పట్టం కట్టాలని ఉవిళ్లూరుతున్నారని అన్నారు.స్థానికుడైన బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గెలిచిన అనంతరం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరీ చేయించి కృషి చేస్తారని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు మేనేజ్మెంట్ కమిటీ స్థానిక బిజెపి శ్రేణులను సమన్వయం చేసుకొని సమయం కేటాయించి పాలకుర్తిలో కమలం జెండా ఎగురవేసే వరకు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంటు ఇంచార్జ్ మురళీధర్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, రాష్ట్ర జిల్లా నాయకులు రంగు రాము, పరుపాటి రామ్, మోహన్ రెడ్డి, కొలుపుల శంకర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్, రచ్చ కుమార్, సోమన్న, సాయిని ఝాన్సీ, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, కమ్మ గాని శ్రీకాంత్, రాజేష్, నవీన్, వెంకన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యాన్ని ఇలా గుర్తించండి

### విరిట్ యాప్ ద్వారా మద్యం ఎక్కడిదో గుర్తించొచ్చు: ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, నవంబర్ 2:

ప్రజలు మీ ఆరోగ్యం పట్ల మద్యం సేవించే ముందు ఈమద్యం ఎక్కడి నుంచి వచ్చింది, కల్తి మందా కాదా (%జవతీఠ్%) విరిట్ యాప్ ద్వారా స్కాన్ చేసి గుర్తించోచ్చనని అచ్చంపేట ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ...... నియోజకవర్గంలో కల్తీ మద్యాన్ని అరికట్టడానికి విరిట్ అనే యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ను ప్రజలు ప్రతి ఒక్కరు మీ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకోవలన్నరు. మీరు మద్యం బాటిల్ కొనేముందు బాటిల్ పై ముందుగా స్కాన్ చేసి మద్యం కల్తీదో కాదో గుర్తించి మద్యం బాటిల్లను కొనాలన్నారు. ఎన్నికల మూమెంట్లో కల్తీ మద్యం వచ్చే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మద్యం బాటిళ్లు, గుడుంబా, గంజాయి వంటి అక్రమంగా తరలిస్తున్న విషయం మీ దృష్టికి వస్తే తక్షణమే 9704240167 - 9948977649 - 8142427819 గల ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మీరు సమాచారం తెలిపిన విషయాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు బాలరాజు, సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్, ఆయన భార్యకు సీరియస్..

## సాయం కోసం ఎదురుచూపు..

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 02:**

ప్రజల సమస్యలే ఆయనకు ప్రధానం. ప్రజా సమస్యల పరిష్కరానికి సర్వం త్యాగం చేస్తున్న ఎందరో జర్నలిస్టుల్లో ఆయన ఒకరు. తన భార్యాపిల్లల కంటే కూడా జనం సమస్యలే ఆయనకు ముఖ్యం. ప్రజల కంటే కూడా తనకు తన కుటుంబమే ఎక్కువ అని ఆయన ఏనాడు అనుకోలేదు. ఎన్నోసార్లు జనం చేత మన్ననలు పొందాడు. కానీ విధి ఆడిన నాటకంలో ఓడిపోయాడు. అనారోగ్యంతో ఆయన భార్య చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే ఏం చేయ లేకపోయాడు. ప్రజా సమస్యల కోసం ఓ జర్నలిస్టుగా నిరంతరం పోరాడిన ఆయన.. తన భార్య విషయంలో మాత్రం నిస్సహాయకుడిగా మిగిలిపోయాడు. భార్య పరిస్థితిని తలచుకొని కుమిలిపోయాడు. ఈ క్రమంలోనే బీపీ డౌన్ కావడంతో బాత్రూంలో జారిపడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయం అయి హన్మకొండలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఓ వైపు తల్లి హైదరాబాద్ లో.. ఇంకో వైపు తండ్రి హన్మకొండలోని ఆసుపత్రుల్లో క్రిటికల్ కండిషన్ లో ఉన్న దుస్థితిని చూసిన వాళ్ల ఒక్కగానొక్క కుమారుడు కన్నీరుమున్నీరు అవుతున్నాడు. తన తల్లితండ్రుల చికిత్స కోసం సాయం చేయాలని వేడుకుంటున్నాడు.





వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన జలగం రాము గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా పని చేస్తున్నాడు. ఆయన భార్య విజయలక్ష్మి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ప్రైమరీ టీచర్ గా పని చేస్తోంది. అయితే రక్తం తక్కువగా ఉండటంతో ఆమెను 20 రోజుల క్రితం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. అయితే అక్కడ ఆమె పరిస్థితి ఏమాత్రం మారకపోగా హెల్త్ కండిషన్ మరింత క్రిటికల్ గా మారింది. దీంతో ఆమెను అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ క్రమంలోనే ఆమె చికిత్స కోసం దాదాపు రూ.4 లక్షల వరకు ఖర్చుపెట్టుకున్నాడు ఆమె భర్తం.అయితే ఆమె బాగు కావాలంటే దాదాపు ఏడెనిమిది లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. కానీ తన దగ్గర పైసా కూడా లేదు. భార్య దుస్థితిని తలుచుకున్న భర్త రాము.. బీపీతో బాత్రూంలో జారిపడ్డాడు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయం అయ్యింది. అతడికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఆయనను హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ప్రస్తుతం అతడి పరిస్థితి సీరియస్ గా ఉంది. ఓ వైపు తల్లి చావుబతుకుల మధ్య హైదరాబాద్ లో చికిత్స పొందుతుండగా.. మరో వైపు తండ్రి హన్మకొండలో సీరియస్ గా ఉండటంతో 9వత తరగతి చదువుతున్న వాళ్ల ఒక్కగానొక్క కుమారుడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడు. సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. అనారోగ్య కారణాలతో అత్యవసర చికిత్స పొందుతున్న తన తల్లితండ్రులకు సాయం చేయాలని ఆ పసివాడు వేడుకుంటున్నాడు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ చికిత్స కోసం ఎదురు చూస్తున్న ఆ దంపతులకు సాయం చేయాలనుకునేవాళ్లు 6281120982 నెంబర్ కు ఫోన్ పే చేయగలరు.



## మనవత్వం చాటిన తోటకూరి శీనన్న

**పెద్ద వంగర (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్02:**

మండలం కేంద్ర%శీ% లోని సమాజంలో మరొకసారి సేవా గుణాన్ని చాటుకున్న గొప్ప నాయకుడు తోటకూరి శ్రీనన్న ఒక మనిషిని ఒక వస్తువు లాగా వాడుకుంటున్న ఈ రోజుల్లో సమాజ సేవ చేసుకుంటూ నిత్యం ప్రజల్లో తిరుగుకుంటూ ఆపదకు సంపదకు అన్ని తానై ప్రజల అవసరాలను తీర్చడంలో దీటుగా మారిన తోటకూరి శీనన్న అవుతాపురం గ్రామానికి దొరికిన ఒక గొప్పవరం గ్రామంలోని తౌసి ప్రమీల(48) అనారోగ్యం తో మరణించగా ఆమె శవాన్ని మోయడానికి బంధువులు కరువైన మన ఊరి ఆడబిడ్డ అని ఆ నలుగురు తానే అయ్యి ఆమె యొక్క దహన సంస్కారాలు తన రెండు భుజాల పైన వేసుకొని ఆమె యొక్క అంతిమయాత్రలను పూర్తి చేసి మరొకసారి సేవా దృక్పథాన్ని చాటుకున్న గొప్ప నాయకుడు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం

**అమ్రాబాద్( నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 2**

అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామంలో గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రచారంలో గడపగడపకు తిరుగుతూ ఆయుష్మాన్ భారత్ మరియు పార్టీ ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన సందర్భంగా ప్రజలలో బిజెపికి అనూయ స్పందన వస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వెలిజాల శ్రీనివాస్ గారు అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలిరాజు, గ్రామ అధ్యక్షులు ఆలేటి రమేష్ గారు బిజెపి సీనియర్ నాయకులు పుల్జాల శేఖర్,చంద్రమౌళి చారి, పొలం బాలకృష్ణ, శంభు శ్రీను గారు సూగురి శాంతి కుమార్ గారు ఆలేటి శ్రీకాంత్ భూసాని శ్రీనివాస్ రెడ్డి పెర్ములా ప్రసాద్ భోగరాజు శంకర్ నల్లగంతుల రాఖి కంచర్ల అజయ్ మొగిలి గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## మేనిఫెస్టోల్లో కార్మికుల డిమాండ్లు ఉంచాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

**పెద్ధవంగర నవంబర్02(నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో 30 శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, స్కీం వర్కర్లకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర కార్మిక డిమాండ్లను రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోల్లో పెట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు పసుల స్వరూప అధ్యక్షతన నిర్వహించిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి డిమాండ్లతో పాటు జిల్లా పరిధిలోని అనేక అంశాల మీద చర్చించి వర్కర్స్ మేనిఫెస్టో రూపొందించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక్క పరిశ్రమ కూడా లేని జిల్లా మహబూబాబాద్ జిల్లాయని, జిల్లాలో ఉక్కు, బైరటిస్, సున్నం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. హమాలి, ట్రాన్స్పోర్ట్, స్ట్రీట్ వెండర్స్, మిర్చి తొడిమెలు తీసేటువంటి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, ఐకెపి వివోఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, సిఐటియు సీనియర్ నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాపోలు వీరన్న, సిఐటియు నాయకులు కసన బోయిన కుమారస్వామి, తిమ్మిడి రవి, గుంటుక కుమార్, పిట్టల రాములు, ఝాన్సీ, మంజుల, రేణుక, సరళ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 02:**

మండల పరిధిలోని సోమారం గ్రామానికి చెందిన కడెం శ్రీను కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. అంతేకా కుండా గ్రామానికి రామసాని కొమరయ్య కూడా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి ల ఆదేశానుసారం తొర్రూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, గ్రామ పార్టీ ఇంచార్జ్ దేవరకొండ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కక్కర్ల సహదేవ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మేడి అరుణ వెంకన్న, మునిగేటి గిరిధర్, గ్రామ పార్టీ నాయకులు మునిగేటి కొమురయ్య, సమ్మయ్య,మల్లేష్,రంగయ్య, సాంబయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్వం జగత్ స్మార్ట్‌ఫోన్ మయం

- ఎన్నికల్లో స్మార్ట్ వర్క్ చేస్తున్న.. స్మార్ట్ ఫోన్..
- గల్లి నుండి ఢిల్లీ ముచ్చట్లు అరచేతిలో..
- సాఫ్ట్‌వేర్ నుండి పశువుల కాపరి వరకు అందుబాటులో సమాచారం
- ఓటరన్న నాడి పట్టడంలో నాయకుల విఫలం..
- ముఖ్య కారణం స్మార్ట్ ఫోన్..
- కనిపించని కరపత్రాలు, వాగ్దానాల గోడపత్రికలు..




తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 02:

ఎన్నికల సమరశకం మోగిందంటేనే కరపత్రాల పంపిణీ, వాగ్దానాల గోడపత్రికలు ఎక్కడ చూసినా కనిపిస్తుండేది.. ఇంటింటి ప్రచారంతో కార్యకర్తలు, నాయకుల హడావిడి ఉండేది.. కానీ కాలం మారింది..ఎన్నికల ప్రచార సగం వంతు స్మార్ట్ ఫోనులోనే స్మార్టుగా జరుగుతుంది..దాంతో సర్వం జగత్ స్మార్ట్ ఫోన్ మయం అన్నట్టుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ నాయకులు ఓటరన్న నాడి పట్టడంలో విఫలమవుతున్నారని స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికల రాజకీయ వేడి మొత్తం సామజిక మాధ్యమాల్లోనే కనిపిస్తోంది. పంచ్లు, కార్టూన్లు, స్పూఫ్ వీడియోలు, సర్వేలు, సవాళ్లు.. ఇలా ఎంతో సృజన నిండిన కంటెంట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వాట్సాప్, ఫేస్బుక్, ట్విటర్, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా ఈ కంటెంట్ను షేర్ చేస్తున్నారు. ప్రధానంగా తటస్థ ఓటర్లను ప్రభావితం చేయడమే దీని లక్ష్యమని నాయకులు అనుకుంటున్నారు. కానీ ఓటర్లు ఎలాంటి కంటెంట్ చేసి ఓటు వేస్తారు అనేది అంచనా వేయడం అతి క్లిష్టమైన పరిస్థితే అనుకోవచ్చు.. గల్లి నుండి ఢిల్లీ వరకు ప్రతి ముచ్చట స్పష్టంగా స్మార్ట్ ఫోనులో క్షణ క్షణం చూస్తుండడంతో మండలం, నియోజక వర్గ రాజకీయ విషయమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాలపై కూడా సామాన్యులకు అవగాహన ఉంది. దాంతో స్మార్ట్ ఫోన్ పట్టిన ఓటర్లు పైకి ఏ జెండా పట్టిన వారికి ఉన్న నీగూడమైన సమాచారంతో ఎవరికి ఓటు వేస్తారనేది రాజకీయ విశ్లేషకులు సైతం చెప్పలేకపోతున్నారు. గత ఎన్నికల్లో ఫోన్ లతో సమాచారం ఇవ్వడం మాత్రమే జరిగేది కానీ వర్తమాన కాలంలో టెక్నాలజీ పెరగడంతో సినిమా థియే టర్లో చూడవలసిన 70 ఎంఎం సినిమా అరచేతిలో చూస్తున్నారు. ఏసి రూ ములో కూర్చునే సాఫ్ట్ వేర్ మొదలు అడవిలో పశువులను కాచే కాపరి వరకు ప్రతి రాజకీయ విషయాన్ని క్షుణ్ణంగా అరచేతిలోని ఫోనులో 70 ఎంఎం క్లారిటీతో పరిశీలిస్తున్నారు చివరికి ఏ నాయకుడికి ఏ సినిమా చూపిస్తారో తెలియడం లేదు దానికి ముఖ్య కారణం స్మార్ట్ ఫోన్..గతంలో ఓటర్లు నాయకుడి పట్ల ఉన్న విశ్వా సాన్ని బట్టి.. పాలన సామర్థ్యాన్ని బట్టి.. సహాయ నీయత బట్టి ఓటు వేసేవారు నేడు పరిస్థితి పూర్తిగా ఉల్టా ఫాల్టాగా మారింది. గెలుపు ఓటములు నిర్ణయించే ఎన్ని కల సర్వే తీరు పూర్తిగా మారింది. జనాల దగ్గరి కి వెళ్లి మాట్లాడే అవసరం లేదు, మనసులో ఉన్న మాటను తెలుసుకునే అవసరం అస్సలు లేదు. సోషల్ మాధ్యమాల్లో ఒక్క పోస్ట్ చేస్తే చాలు క్షణాల్లో ఎంతమంది ఏ నాయకుడికి మొగ్గ చూపుతున్నారు. ఏ నాయకుడిపై ఎలాంటి అభిప్రా యం ఉందో స్పష్టంగా తెలుస్తోంది. దీనిలో మరో తిరకాసు ఉంది ఈరోజు సోషల్ మాధ్యమాల్లో ఒక అభిప్రాయాన్ని తెలిపిన వ్యక్తి మరుసటి రోజు అభిప్రాయాన్ని మార్చుకుంటున్నారు దాంతో సోషల్ మాధ్యమాల వ్యూహకర్త లకు కూడా ఓటరన్నల మస్తిష్కంలో ఏముందో అర్థం కావడం లేదు. ఏదేమైనాప్పటికీ ఈ ఎన్ని కల్లో ఎన్నికల ఫలితాలను మార్చడంలో స్మార్ట్ ఫోన్ పాత్ర కీలకం కాబోతోంది.

## మద్యం అమ్మకాలపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి



మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 02:

జిల్లాలో మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టాలని ఆకస్మికతనిఖీలు చేపట్టి కేసులు బుక్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మద్యం విక్రయాలు నగదు పంపిణీలు ఇసుక తరలింపు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా గూడూరు మండలం పై సమీక్షిస్తూ 51 పోలింగ్ స్టేషన్లో పరిధిలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు గూడూరు మండలంలో 39 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 84 హెబిటేషన్లు ఉన్నాయని 150 బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతున్నదని వివరించగా తక్షణం బెల్ట్ షాపులు మూసి వేయించాలన్నారు. ప్రతిరోజు 900 లీటర్ల అమ్మకాలు జరిగే ప్రాంతంలో కేవలం పదుల సంఖ్యలోనే కేసులు బుక్ చేయడం సరికాదన్నారు. ఇసుక తరలింపు పై మాట్లాడుతూ జాతీయ రహదారులపై ఇసుక ట్రాక్టర్లు కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని గోడౌన్స్ సినిమా హాల్స్ తనిఖీ చేయాలని బ్యాంకుల ఖాతాలు లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు ఎస్ ఎస్ టి టీమ్స్ విస్తృతంగా వినియోగించుకోవాలని ఓటర్ల జాబితాలో పోలింగ్ స్టేషన్లపై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల భద్రతకై మన ఊరు మన బడి పాఠశాలల పరిధిలో ఉన్న వాటికి కాంపౌండ్ నిర్మాణం చేపట్టాలని లేని పాఠశాలలకు బార్కేటింగ్ చేయించాలన్నారు. పోడు పట్టాల సమస్య లేదని అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తేగా పోలింగ్ మార్జిన్స్ కొద్దిగా తేడాలు ఉన్నచోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెట్రోల్ బంక్స్ నిర్వహణపై దృష్టి పెట్టాలని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం బైండ్ ఓవర్ కేసులు వనరల్ బుల్ మ్యాపింగ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద తాసిల్దార్ లు, ఎంపీడీవోలు పోలీస్ అధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




దోమలపెంట రేంజ్ పరిధిలో

## అక్క మహాదేవి గుహలు

- వజ్రాల మడుగు టవర్లను సందర్శించిన రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాకేష్ మోహన్ దోబ్రియల్



అమ్రాబాద్ (నేటి ఫోకస్న్యూస్) నవంబర్ 2



ఏటిఆర్ ప్రాంతం టూరిజంలో అద్భుతంగా గా ఉందని రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాకేష్ మోహన్ దోబ్రియల్ అన్నారు. గురువారం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లోని దోమల పెంట రేంజ్ పరిధిలోని రివర్ బోట్ పెట్రోలింగ్, ఆక్టోపస్ వ్యూ పాయింట్, వజ్రాల మడుగు వాచ్ టవర్లను పరిశీలించారు. కుటుంబ సమేతంగా అక్క మహాదేవి గుహలను సందర్శించారు. మరియు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పనిచేస్తున్న అటవీశాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగులైన 240 మంది యాక్సిడెంట్ మరియు హెల్త్ స్కీంను అమలు చేస్తున్నట్లు బేస్ క్యాంప్ వాచర్లతో పిసిసిఎఫ్ మాట్లాడడం జరిగింది. అటవీ శాఖ సిబ్బంది మరియు బేస్ క్యాంప్ సిబ్బంది పనితీరును అభినందించారు. వీరికి పది లక్షల జీవిత బీమా పాలసీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిపిటి, సిసిఎఫ్ శ్రీ క్షితిజ, డీఎఫ్ఓ రోహిత్, మరియు ఎఫ్డివోలు, ఎఫ్ఆర్ఓలు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపర్తిలో లారీ, బస్సు ఢీ..

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

రాయపర్తి (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 02:

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో వరంగల్– ఖమ్మం జాతీయ రహదారి పై ఆర్టీసీ బస్ కు తప్పిన పెనుప్రమాదం వరంగల్ నుండి తొర్రూర్ కు వెళ్తున్న లారీ రాయపర్తి పోలీస్ స్టేషన్ కి అతి సమీపంలో రోడ్డు పైకి వచ్చిన గొర్రెలను ఢీ కొట్టిన లారీ వెనాకాలే వస్తున్న తొర్రూర్ డిపోకి చెందిన ఆర్టీసి బస్సు లారీ వెనక భాగం తగలడంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలు..మానవత్వం చాటుకున్న మంత్రి మేనల్లుడు గుడిపూడి గోపాలరావు గాయాలైన వారిని తన సొంత వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

